అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

గాంధీనగర్ ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎన్నికల ఇన్‌చార్జి ఇనుగాల పెద్దిరెడ్డి

- హుస్నాబాద్ నియోజకవర్గంలో రూ.9వేల కోట్ల అభివృద్ధి
- మళ్లీ గెలిపిస్తే నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా
- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్
- హుస్నాబాద్ మండలంలో ఎన్నికల ప్రచారం
- సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపిద్దాం
- హుస్నాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి ఇనుగాల పెద్దిరెడ్డి

హుస్నాబాద్/హుస్నాబాద్ రూరల్ : అక్టోబర్ 28 : హుస్నాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ కోరారు. శనివారం హుస్నాబాద్ మండలంలోని తోటపల్లి, గాంధీనగర్, మడద, రాములపల్లి, మాలపల్లి, పొట్లపల్లి, బంజేరుపల్లి, కూచనపల్లి, పందిల్ల గ్రామాల్లో బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి ఇనుగాల పెద్దిరెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో జరిగిన ప్రచారంలో సతీశ్‌కుమార్ మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలో తొమ్మిదేండ్లలో రూ.9వేల కోట్లతో అభివృద్ధి పనులు పూర్తిచేయడంతో పాటు సంక్షేమ పథకాలను అమలు చేశామన్నారు. నియోజకవర్గంలో ఒక్కో గ్రామానికి రూ.60లక్షల నిధుల మంజూరు చేయించి డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. నియోజకవర్గ ప్రజలు మరోసారి గెలిపిస్తే గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేసి వృద్ధుల పింఛన్ రూ.5వేలు, దివ్యాంగులకు పింఛన్ రూ.6వేలు, రైతుబంధు రూ.16వేలు, రూ.400లకే గ్యాస్ సిలిండర్, ప్రతి మహిళకు రూ.3వేల భృతి, వడ్డీలేని రుణాలు తీసుకుందామన్నారు.

కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి, ఎంపీపీ లకావత్ మానస, మార్కెట్ చైర్‌పర్సన్ ఎడబోయిన రజనీతిరుపతి రెడ్డి, ఎన్ఎల్‌సీఎఫ్ డైరెక్టర్ రాజ్యలక్ష్మి, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వంగ వెంకట్రామ్‌రెడ్డి, సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అడుగడుగునా నీరా'జనం'...

హుస్నాబాద్ మండలంలోని తొమ్మిది గ్రామాల్లో ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి జనం నీరాజనం పలికారు. దాదాపు అన్ని గ్రామాల్లో సతీశ్‌కుమార్‌కు మహిళలు, యువత, రైతులు ఘనస్వాగతం పలికారు. మహిళలు కోలాటం ఆటలు, బతుకమ్మలు, బోనాలతో తరలివచ్చి ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌కు మద్దతుగా నిలిచారు. 'గుర్తుల గుర్తుంచుకో రామక్క.. కారును గుర్తుంచుకో రామక్క..' పాటకు చిందులేసి జై తెలంగాణ, జై కేసీఆర్, జై సతీశ్‌కుమార్ నినాదాలతో హోరెత్తించారు.

సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపిద్దాం

బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి ఇనుగాల పెద్దిరెడ్డి

ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించి, కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేద్దామని, ప్రజలందరూ కారుగుర్తుకు ఓటు వేయాలని మాజీమంత్రి, ఎన్నికల ఇన్‌చార్జి ఇనుగాల పెద్దిరెడ్డి కోరారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 24గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, ఆసరా పింఛన్లు ఇవ్వడంతో పాటు కరువు ప్రాంతాలను సస్యశ్యామలం చేసేందుకు సాగునీటి ప్రాజెక్టులను నిర్మించిన ఘనత సీఎం కేసీఆర్‌కే చెందుతుందన్నారు. ప్రజారంజకమైన మ్యానిఫెస్టోను ప్రకటించి మళ్లీ ప్రజల ముందుకొస్తున్న సీఎం కేసీఆర్‌ను, బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

హుస్నాబాద్ రూరల్: రాములపల్లిలో కోలాట నృత్యాలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న మహిళలు

కోహెడలో పోలీసుల తనిఖీలు

కోహెడ, అక్టోబర్ 28 : కోహెడలోని నలుమూలల క్రాసింగ్‌ల వద్ద శనివారం కేంద్ర పోలీస్ బలగాలు, పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. సీఐ ఎర్రోళ్ల కిరణ్ మాట్లడుతూ సరైన ధ్రువపత్రాలు లేకుండా డబ్బు, నగదు, ఖరీదైన వస్తువులను వాహనాల్లో తీసుకెళ్లవద్దన్నారు. కార్యక్రమంలో కోహెడ, చిగురుమామిడి, అక్కన్నపేట ఎస్సైలు తిరుపతి, మహేశ్, శ్రీనివాస్, వివేక్‌లతో పాటు 100మంది పోలీసులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల తనిఖీ

బెజ్జంకి, అక్టోబర్ 28 : మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ శ్యామ్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో వసతులను పరిశీలించారు. ఆయన వెంట రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

ఆటోడ్రైవర్లకు సీఐ కౌన్సెలింగ్

హుస్నాబాద్, అక్టోబర్ 28 : పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తున్న ఆటోడ్రైవర్లకు హుస్నాబాద్ సీఐ ఎర్రల కిరణ్ కౌన్సెలింగ్ నిర్వహించారు. శనివారం సాయంత్రం హుస్నాబాద్ మండలం పందిల్ల గ్రామ స్టేజీ వద్ద ఆటోలో 10మందికి పైగా కూలీలను తరలిస్తున్న డ్రైవర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సై తోట మహేశ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

శనిగరంలో ఎక్సైజ్ అధికారుల దాడులు

కోహెడ అక్టోబర్ 28 : మండలంలోని శనిగరం గ్రామం వడ్డెర కాలనీలో శనివారం హుస్నాబాద్ ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఇందులో 300లీటర్ల బెల్లం పానకాన్ని పట్టుకున్నారు. పోలీసులు బెల్లం పానకాని పారబోశారు. సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేస్తామని సీఐ మోహన్ కుమార్ తెలిపారు. ఎస్సై అనిల్, డీటీఎఫ్ ఎస్సై సరిత, హుస్నాబాద్ ఎస్సై దామోదర్, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసుల తనిఖీలు.. పట్టుబడిన నగదు

సిద్దిపేట టౌన్, అక్టోబర్ 28 : పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేపడుతున్నారు. సిద్దిపేట వన్‌టౌన్ సీఐ కృష్ణారెడ్డి నేతృత్వంలో శనివారం కొత్త బస్టాండ్ బావీస్ ఖానాపుల్ వద్ద సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గజ్వేల్‌కు చెందిన గట్టు శివకుమార్ ఎలాంటి అనుమతులు లేకుండా రూ.9లక్షలను నగదును తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు.

సిద్దిపేటలో తనిఖీల్లో పట్టుబడిన నగదును సీజ్ చేస్తున్న పోలీసులు

హుస్నాబాద్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓటర్లకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న తదితరులు

సతీశ్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి

మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న

హుస్నాబాద్ టౌన్, అక్టోబర్ 28 : హుస్నాబాద్ పట్టణాన్ని కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని ఒకటో వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీలకతీతంగా పనిచేసే మచ్చలేని మహానాయకుడు సతీశ్‌కుమార్‌ను గెలిపించాలన్నారు. పేదల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. సంక్షేమం, అభివృద్ధిని సమానంగా చేపడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మూడోమారు గెలిపించాలని ఆమె కోరారు. ప్రచారంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టి గోపాల్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు బండి పుష్ప, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, కౌన్సిలర్లు కొంకట నళినిదేవి, వాల సుప్రజ, మిర్యాల రమేశ్, బొజ్జ హరీశ్, కోఆప్షన్ సభ్యులు అయూబ్, శంకర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ముప్పిడి రాజిరెడ్డి, గాదపాక రవీందర్, కొంకట రవీందర్, కూతాటి విజయభాస్కర్, లక్ష్మణ్‌నాయక్, వాల నవీన్ రావు, పూదరి రవీందర్, బొల్లి శ్రీనివాస్, బొల్లం నవీన్, కాథాసు థామస్, గంధం చిరంజీవి, లాజరస్, ఆనంద్, దొంతరబోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు.

గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

బీఆర్ఎస్‌లో చేరికలు

బెజ్జంకి, అక్టోబర్ 28 : మండలంలోని రేగులపల్లి గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేశారు. రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తిమ్మాపూర్ పార్టీ కార్యాలయంలో గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై స్వచ్ఛందంగా పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు రసమయి బాలకిషన్‌కు మద్దతుగా ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో స్వామి, సంతోష్, రాజు, ఆంజనేయులు, మొగిలి, రాజేశ్వర్ పాల్గొన్నారు.

ఫ్లయింగ్‌స్క్వాడ్ అధికారుల తనిఖీలు

బెజ్జంకి, అక్టోబర్ 28 : మండల కేంద్రంలోని ఎంపీపీ లింగాల నిర్మల ఇంట్లో నగదు దాచినట్లు ప్రతిపక్ష పార్టీ నాయకుల ఫిర్యాదుతో శుక్రవారం అర్ధరాత్రి ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారుల బృందం తనిఖీ చేసింది. తనఖీల్లో ఎలాంటి నగదు లభించలేదని బృంద సభ్యుడు ఎంపీవో విష్ణు తెలిపారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు తమపై తప్పుడు ఫిర్యాదులు చేయడం సరికాదని ఎంపీపీ లింగాల నిర్మల ఒక ప్రకటనలో ఖండించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్ భారీ మోజార్టీతో గెలుస్తాడనే అక్కసుతో ప్రజలను తప్పిదోవ పట్టించేందుకు ప్రతిపక్షాలు కుట్రచేస్తున్నాయని, ప్రజలు బీఆర్ఎస్‌కే అండగా ఉంటారన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

KIDNEY STONES

★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం॥, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidney Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

BUSINESS OFFER

★ ప్రముఖ కంపెనీలో.. ఇన్వెస్ట్‌మెంట్ పార్టనర్‌గా నెలకు మీ పెట్టుబడిపై 10% డివిడెండ్, ప్రతిరోజు ఆదాయం, 24/7 any time బ్యాంక్ ద్వారా విత్ డ్రా. Free ట్రైనింగ్: 9392870811.
NT-318050

WANTED

★ CIVIL Site Engineer with Experience 5 years. Job Location: Chanda Nagar. Contact: +91 9912990546.
NT-Narsa Reddy

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

★ ఒక ప్రముఖ సర్వే సంస్థలో తెలంగాణ ఎలక్షన్ క్యాంపెయిన్ & సర్వే చేయుటకు రాజకీయ అవగాహన కలిగిన వెండార్స్ (500+టీం మెంబర్స్) కావలెను. సంప్ర: 7396856819, 7386886819.
NT-320424-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.